## కళా, సేవా రంగాలలో మేటి నాగభూషణ శర్మ

# జీవిత కాల పురస్కారానికి ఎంపిక

**తెనాలి పట్టణ రంగస్థల కళాకారుల సంఘు జీవితకాల సాధన పురస్కారానికి మొదలి నాగభూషణ శర్మను ఎంపిక చేశారు. కళారంగంలో అత్యున్నత ప్రతిభ కనబరిచి సేవలందించిన వారిని ఈపురస్కారం కింద 2005 నుంచి ఎంపిక చేస్తున్నారు. మార్చి 8వ తేదీన ఈపురస్కారాన్ని జరపనున్నట్లు అధ్యక్షుడు నాగళ్ళ వెంకట దుర్గా ప్రసాద్ తెలిపారు.**


నాగభూషణ శర్మ

తెనాలి కల్చరల్, ఫిబ్రవరి 17 (ఆన్ లైన్): మొదలి నాగభూషణ శర్మ 1936లోజన్మించారు. వీరు రాసిన నాటకాలు విషాదంతో రాజా ఈడిపస్, ప్రజానాయకుడు ప్రకాశం, నాటికల అన్వేషణ, అడ్డదారి, ఆగస్ట్15, జన్మభూమి, రాజదండం, గ్రంధాలు, ది సురభి థియేటర్ ఆఫ్ ఆంధ్రా, నాటక శిల్పం, నాటక పదకోశం, తెలుగు నవలా వికాశం మొదలైన విమర్శనా గ్రంధాలు రచించారు. వీరి సంపాదకత్వంలో ఆచార్య ఆత్రేయ, నూరేళ్ళ తెలుగునాటక రంగం , నూరేళ్ళ కన్యాశుల్కం, నాట్యకళ తెలుగు నాటక రంగ శతజయంతి మొదలైన సంచికలు నడిపారు. ఆంగ్ల గ్రంధాలు బళ్ళారి రాఘువ, మాస్టర్ డిసైపుల్, ది ష్యాడో పప్పెట్ క్రియోటర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కూడా వీరి కలం నుంచి జాలు వారినవే. పలు విశ్వవిద్యాలయాలలో ఆచార్యునిగా పనిచేశారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బోర్డు మెంబర్‌గా, సంగీత నాటక కేంద్ర అకాడమీ సభ్యులుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరు సార్లు జాతీయ నాటకోత్సవాలను నిర్వహించి, వివిధ భాషా నాటకాలను పరిచయం చేశారు. భారత దేశంలో 20 విశ్వవిద్యాలయాలలో నాటక రంగ విజిటింగ్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. సంస్కృతి నాటకం, తెలుగు నాటకం, పాశ్యాత్య నాటకాల మీద లోతైన అధ్యయనం పరశోధన చేసిన నాగభూషణ శర్మకు పురస్కారం అందజేస్తున్నామని అధ్యక్షులు వెంకటదుర్గాప్రసాద్ తెలిపారు. పురస్కారాలను 2005లోనేతి పరమేశ్వర శర్మ, 2006లో చాట్ల శ్రీరాములు, 2007లో పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, 2008లో అన్నపురెడ్డి శివరామిరెడ్డిలకు ప్రదానం చేశారు.

ఆంధ్రజ్యోతి బుధవారం 18 ఫిబ్రవరి, 2009